ఈ 'సారీ' ఆన్‌స్క్రీన్ లేనట్టే

- మాన్యువల్‌గానే ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం
- మార్చి మొదటి వారం నుంచే ప్రారంభం
- ఏర్పాట్లలో బోర్డు అధికారుల నిమగ్నం

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనంపై కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడింది. ఆన్‌స్క్రీనా.. లేక మాన్యువల్‌గానా అన్న అంశానికి ఫుల్‌స్టాప్ పడింది. ఈ ఏడాది ఆన్‌స్క్రీన్ మూల్యాంకనం లేనట్టేనని ఇంటర్‌బోర్డు వర్గాలు వెల్లడించాయి. మొత్తం మీద ఈ ఏడాది మూల్యాంకనం ఎప్పటిలాగే మాన్యువల్‌గానే చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. జవాబుపత్రాలను ఆన్‌స్క్రీన్ మూల్యాంకనం చేయాలన్న బోర్డు ప్రయత్నాలకు నిరుడు బ్రేకులు పడగా, ఈసారి కూడా అదే పునరావృతమైంది. ఇంటర్ జవాబుపత్రాలను మాన్యువల్‌గా కాకుండా, ఆన్‌స్క్రీన్ మూల్యాంకనం చేయాలని 2022లో బోర్డు నిర్ణయం తీసుకొన్నది. ప్రయోగాత్మకంగా 2023 మార్చి వార్షిక పరీక్షల నుంచే ఈ విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. పలు కారణాలతో నిరుడు అమలు కాలేదు. ఈ ఏడాది మాన్యువల్‌గానే మూల్యాంకనం చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ఏడాది ఇంటర్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది 9.5లక్షలకుపైగా అభ్యర్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. మార్చి మొదటి వారం నుంచే మూల్యాంకన ప్రక్రియ ప్రారంభంకానున్నది.

నవీన్‌మిత్తల్ చొరవతోనే..

ఇప్పటికే పాలిటెక్నిక్ కోర్సుల్లో, బీఆర్ అంబేద్కర్ వర్సిటీలో, ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజీల్లో, జేఎన్టీయూలో ఆన్‌స్క్రీన్ మూల్యాంకనాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నారు. ఇంటర్‌బోర్డు సెక్రటరీగా పనిచేసిన నవీన్‌మిత్తల్ ఈ ప్రయోగాత్మక విధానాన్ని అమలుచేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకొన్నారు. ఇంటర్‌బోర్డు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. 2023లో 35 లక్షలు, 2024లో 45లక్షలు, 2025లో 55 లక్షల చొప్పున ఇంటర్ జవాబుపత్రాలను మూల్యాంకనం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. పేపర్లను స్కాన్‌చేయడం, బార్‌కోడ్ కేటాయించడం వంటి పనులు చేపట్టేందుకు 2023 జనవరిలో బోర్డు అధికారులు గ్లోబల్ టెండర్లు ఆహ్వానించారు. పలు కారణాలతో ఈ టెండర్లు రద్దయ్యాయి.

సీఏ ఫైనల్, ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) ఫలితాలు విడుదలయ్యాయి. సీఏ ఫైనల్, సీఏ ఇంటర్మీడియట్ ఫలితాలను అధికారులు మంగళవారం విడుదల చేశారు. సీఏ ఫైనల్ గ్రూప్ -1లో 9.46శాతం, గ్రూప్ -2లో 21.6శాతం, రెండింటిలో 9.42శాతం చొప్పున విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇక సీఏ ఇంటర్మీడియట్ తీసుకొంటే గ్రూప్ -1లో 16.78శాతం, గ్రూప్ -2లో 19.18శాతం, రెండింటిలో 9.73 శాతం చొప్పున విద్యార్థులు పాసయ్యారు.

'ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి'

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్జీటీయూ) ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం ఎస్జీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి అరికెల వెంకటేశం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి, పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో హెచ్‌ఎంతో పాటు కనీసం ఇద్దరు టీచర్లుండాలని, సీపీఎస్‌ను రద్దుచేయాలని, గ్రామపంచాయతీకి ఒక మాడల్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటుచేయాలని కోరారు. ఎస్జీటీలకు టీచర్ ఎమ్మెల్సీ ఓటుహక్కు కల్పించాలని, పదోన్నతులు, బదిలీలు పూర్తిచేసి, కొత్త టీచర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

'ఏపీ తరహాలో పాత పింఛన్‌ను అమలుచేయండి'

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగ ప్రకటనలు 2004కు ముందే వెలువడి, 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ స్థానంలో పాత పింఛన్‌ను అమలుచేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఏపీలో ఇలాంటికి వారికి పాత పింఛన్ అమలుచేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించిందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముల కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావులు తెలిపారు. ఇదే తరహాలో తెలంగాణలోను అమలుచేయాలని కోరారు.

నుమాయిష్‌లో వొకేషనల్ చదువుల సమాచారం

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : ఇంటర్మీడియట్ వొకేషనల్ కోర్సులకు ప్రాచుర్యం కల్పించేందుకు ఇంటర్ విద్య అధికారులు కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఇందులోభాగంగా హైదరాబాద్ నాంపల్లిలో ఎగ్జిబిషన్ సొసైటీ.. నుమాయిష్‌లో 'వృత్తి విద్యలు ఉపాధి అవకాశాలు' పేరిట స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ స్టాల్‌ను మంగళవారం ఇంటర్ విద్య డైరెక్టర్ శృతి ఓజా, ఆర్జేడీ జయప్రదాబాయి ప్రారంభించారు. రాష్ట్రంలో 185 ప్రభుత్వ జూనియర్ కాలేజీలుండగా, వీటిల్లో 22 రకాల వృత్తివిద్యాకోర్సులను, మరో 53 స్వల్పకాలిక వృత్తివిద్యా కోర్సులను (షార్టర్మ్) నిర్వహిస్తున్నారు. ఆయా కోర్సులు, ఉపాధి సమాచారాన్ని ఈ స్టాల్ ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

ఏఐసీటీఈ లోకి బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ కోర్సులు

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులైన బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ), బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీసీఏ), బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (బీఎంఎస్) కోర్సుల నిర్వహణపై అఖిలభారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) కీలక నిర్ణయం తీసుకొన్నది. ఈ మూడు కోర్సులను ఏఐసీటీఈ తన పరిధిలోకి చేర్చింది. అదేవిధంగా కామన్ కరికులాన్ని అమలుచేయనున్నది. ఈ మూడు కోర్సులను నిర్వహించే కాలేజీలు ఇక నుంచి ముందుగా ఏఐసీటీఈ అనుమతి పొందాలి.. ఆ తర్వాత వర్సిటీల నుంచి పర్మిషన్ పొందాల్సి ఉంటుంది. ఈ నిర్ణయాన్ని తెలంగాణ డిగ్రీ కాలేజీ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు వ్యతిరేకిస్తున్నారు.

బైక్ విడుదలకు 5 వేలు డిమాండ్

- ఏసీబీకి చిక్కిన ట్రాఫిక్ కానిస్టేబుల్

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 9 (నమస్తే తెలంగాణ)/హిమాయత్‌నగర్: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ బైక్‌ను తిరిగి ఇవ్వడానికి రూ.5 వేలు లంచం తీసుకుంటూ నారాయణగూడ ట్రాఫిక్ కానిస్టేబుల్ వికాస్‌కుమార్ యాదవ్ మంగళవారం ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా రంజాన్ అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఆ బైక్‌ను విడిపించేందుకు తన స్నేహితుడు ఖాజా హబీబుద్దీన్‌తో కలిసి రంజాన్ కానిస్టేబుల్‌తో మాట్లాడాడు. బైక్‌ను వదిలిపెట్టేందుకు కానిస్టేబుల్ రూ.5 వేలకు బేరం కుదుర్చుకున్నాడు. ఈ విషయంపై హబీబుద్దీన్ ఏసీబీని ఆశ్రయించాడు. నారాయణగూడ ట్రాఫిక్ ఠాణా వద్ద వికాస్ లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నిందితుడిని నాంపల్లిలోని ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరుపరిచారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులపై దాడి

నిజామాబాద్ క్రైం, జనవరి 9: నిజామాబాద్ జల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా తనిఖీ చేస్తున్న పోలీసులపై ముగ్గురు యువకులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సాయంత్రం త్రీటౌన్ ఎస్సై ప్రవళిక, ఏఎస్సై లీలాకృష్ణ, కానిస్టేబుళ్లు నర్సింహులు, రాజు శివాజీచౌక్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో బైక్‌పై వస్తున్న ముగ్గురిని ఆపారు. సుధీర్ అనే యువకుడిని బ్రీత్ అనలైజర్‌లో ఊదాలని ఏఎస్సై సూచించగా, వెనుక కూర్చున్న శంకర్, గోపి బైక్ దిగి తమనే చెకింగ్ చేస్తావా? అంటూ ఏఎస్సైను కింద పడేసి చాతీపై కూర్చున్నారు. కానిస్టేబుల్‌పై కూడా దాడి చేశారు. ఏఎస్సై ఫిర్యాదు మేరకు యువకులపై కేసు నమోదు చేశారు.

నేటి నుంచి జాతీయ చేనేత ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని పీపుల్స్‌ప్లాజాలో ఈ నెల 10 నుంచి 23 వరకు నిర్వహించనున్న జాతీయ చేనేత ప్రదర్శన-2024కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు. కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రదర్శనలో తెలంగాణతో పాటు తమిళనాడు, వెస్ట్‌బెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, బీహార్, జమ్ముకశ్మీర్ తదితర రాష్ట్రాలకు చెందిన వస్త్రాలు, ఇతర కళాఖండాలు ఉంటాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల140 అపెక్స్ చేనేత సహకార సంఘాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయని చెప్పారు.

'వ్యూహం' విచారణ నేటికి వాయిదా

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన వ్యూహం సినిమాను చూసి నిర్ణయం తీసుకునేలా ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ప్రతిపాదనపై వాదప్రతివాదనలు జరిగాయి. ఒకసారి సెన్సార్‌బోర్డు సర్టిఫికెట్ ఇచ్చాక మరో కమిటీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన చెల్లదని నిర్మాత తరపు సీనియర్ న్యాయవాది ఏ వెంకటేశ్ చెప్పారు. కమిటీ నివేదికను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు ఇచ్చామని సెన్సార్‌బోర్డు తరపున అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ తెలిపారు. వాదనలు బుధవారం కొనసాగనున్నాయి.

గ్లాండ్ కెమికల్స్‌లో ఐటీ సోదాలు

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ప్రముఖ ఫార్మా స్యూటికల్ కంపెనీ గ్లాండ్ కెమికల్స్ కంపెనీపై ఆదాయపు పన్ను శాఖ మంగళవారం దాడులు చేసింది. రాయదుర్గం, మొయినాబాద్, కోకాపేటలోని కంపెనీ ఆఫీసుల్లో, ఎండీ బీఎన్ మల్లేశ్వరరావు, మరో ఐదుగురు డైరెక్టర్ల ఇండ్లలో సోదాలు చేసింది. ఆదాయ పన్ను ఎగవేత ఆరోపణల నేపథ్యంలో కంపెనీ ఎండీ బీఎన్ మల్లేశ్వరరావు, మరో ఐదుగురు డైరెక్టర్లు, ఆయన బంధువుల ఇండ్లపై సోదాలు చేసింది.

తగ్గని ఆన్‌లైన్ చదువుల క్రేజీ

- గత రెండేండ్లలో 27 లక్షలకు పెరిగిన నమోదు : ఫిజిక్స్‌వాలా స్టడీ

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): దేశంలో ఆన్‌లైన్ లెర్నింగ్ క్రేజీ ఏమాత్రం తగ్గడం లేదు. ఒకవైపు ఆఫ్‌లైన్‌లో ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తున్నా.. కరోనా పరిస్థితుల నుంచి బయటపడ్డా.. ఇంకా మనవాళ్లు ఆన్‌లైన్ చదువులనే అమితంగా ఇష్టపడుతున్నారు. 2022 జనవరి నుంచి 2023 డిసెంబర్ మధ్యకాలంలో ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్స్ 27 లక్షలకు పెరిగినట్లు ఫిజిక్స్‌వాలా సంస్థ తేల్చింది. ఆన్‌లైన్ లెర్నింగ్ వేదిక 'ఫిజిక్స్‌వాలా' సంస్థ ఆన్‌లైన్ చదువులపై అధ్యయన వివరాలను వెల్లడించింది. కరోనా తర్వాత ఆన్‌లైన్ లెర్నింగ్ పట్ల ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు సంస్థ విశ్లేషించింది.




hi NANNA
5వ వారం
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15PM
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
టివోలి - సికింద్రాబాద్ 1.20,7.50
ప్రసాద్ ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.35,5.25,8.15
మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 7.10PM
పివిఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ 1.10,7.45PM
మీరజ్ ఎ/సి - ఐడిపిఎల్ 7.10PM
పివిఆర్ పెంట్రల్ - పంజాగుట్ట 12.45,7.35PM
మీరజ్ ఎ/సి - చందానగర్ 7.10PM
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.20,9.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 7.25,10.40PM
లక్ష్మినరసింహా - మియాపూర్ 7.30PM
పివిఆర్ గలేరియా -పంజాగుట్ట 12.45,7.35PM
ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ 4.30PM
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 3.45,10.10PM
మోలాలి 10.15,1.15,4.15,7.15,10.15
పివిఆర్ పివిఆర్ - మూసారంబాగ్ 12.25,7.35PM
రాఖిక ఎ/సి - కాప్రా 7.15PM
పివిఆర్ ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి 2.20PM
లక్ష్మీకళక - మూసాపేట్ 2.30,9.30
పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,7.25PM
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 1.50PM
పివిఆర్ ATRIUM - గచ్చిబౌలి 4.15,10.40PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.50,4.40,7.30,10.30
పివిఆర్ ఎస్2 - మల్లాపూర్ 1.15,7.15PM
పివిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.20,7.35PM
సినీపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి 4.50,8.00PM
సినీపోలిస్ డి.యస్.ఎల్ ఎ/సి- ఉప్పల్ 4.35,10.40
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 3.25,7.45PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.55,7.35PM
జి.ఎస్.ఎమ